# కృష్ణోపనిషత్తు

1. స ఏవ జగదన్తర్యామి, స ఏవ సర్వాత్మకః, స ఏవ ముముక్షుభి
ర్ధ్యేయః, స ఏవ మోక్ష ప్రదః, ఏతం స్మృత్వా సర్వేభ్యః పాపేభ్యో
ముచ్యతే, తన్నామ సంకీర్తయ న్విష్ణుసాయుజ్యం గచ్ఛతి, తదేతత్.

కృష్ణ పరమాత్మయే ఈ జగత్తునకు అంతర్యామి.

అతడే సర్వాత్మకుడు. అతడే ముముక్షువులకు ధ్యేయము. అతడే మోక్షప్రదుడు.

అతనిని స్మరించి మనుజుడు సమస్త పాపములనుండియు విడివడుచున్నాడు.

అతని నామమును సంకీర్తన చేసి విష్ణు సాయుజ్యమును బడయుచున్నాడు.